ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 53 | శుక్రవారం 21 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




### గవర్నర్లు, రాష్ట్రపతికి

# గడువు విధించలేం..!



- గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం
- బిల్లుకు సమ్మతించడం, రిజర్వ్‌లో పెట్టడం, రాష్ట్రపతికి పంపడం, తిరస్కరించి అసెంబ్లీకి పంపడం...
- సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

**న్యూ ఢిల్లీ, నవంబర్ 20 :**

గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది.రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, (మిగతా 2లో)

### సిబిఐ కోర్టుకు హాజరైన

# వైయస్ జగన్

**వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం...జగన్ రాకతో అభిమానుల సందడి**



**హైదరాబాద్, నవంబర్ 20 :**

అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ (మిగతా 2లో)

**కాంగ్రెస్ గెలిచినా..బాబు గెలిచినా**

# కాపులచలవే

**రేపల్లె కాపు కార్తీక సమారాధనలో**

**మాజీ మంత్రి అంబటి రాంబాబు**



**గుంటూరు, నవంబర్ 20 :**

1989లో కాంగ్రెస్ గెలవడానికి, 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం కావడానికి కాపులే కారణం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపులు సీఎం అయినా, కాకపోయినా.. ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది అప్పుడప్పుడు నిర్ణయిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలోకాపు అభ్యర్థి పోటీలో ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. తాను మాత్రం రేపల్లెకు వచ్చే అవకాశం లేదని (మిగతా 2లో)

### అమెరికా నుంచి

# ఆయుధాలు

- 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం....
- అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం.....
- ఇది కంప్యూటర్‌తో నియంత్రించే క్షిపణి..



**వాషింగ్టన్, నవంబర్ 20 :**

భారత్–అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ (మిగతా 2లో)

### తిరుమలలో

# రాష్ట్రపతి

- రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం...
- తిరుచానూరులో పద్మవాతి అమ్మవారి దర్శనం, నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము...
- హైదరాబాద్‌కు, తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం



2లో

### ముందే దాచుకున్న

# అండాలతో గర్భం

- సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్..
- దాచుకున్నఅండాలతో ఎప్పుడైన గర్భం
- ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి
- ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు రావొచ్చు
- 39 ఏళ్ల వయసులో కవలలకు జన్మనిస్తానన్న ఉపాసన..



**హైదరాబాద్, నవంబర్ 20 :**

టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో (మిగతా 2లో)

**కర్నాటకలో మళ్లీ సిఎం**

# రాజకీయం

**డికే కు పగ్గాలు అప్పగించాలంటున్న ఆయన వర్గం**



**బెంగుళూరు, నవంబర్ 20 :**

కర్ణాటకలో మళ్లీ పవర్ పాలిటిక్స్‌కు తెరలేచాయి. తాజాగా కర్ణాటక అధికార పార్టీ పంచాయితీ ఢిల్లీ హైకమాండ్‌కు చేరింది. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంది. ఇప్పుడు డీకే శివకుమార్ వర్గం.. సీఎం సిద్ధరామయ్యను మార్చాలంటూ డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్తున్నారు. రాష్ట్రంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు ఇవ్వాలని ఆయన వర్గం ఎమ్మెల్యే కోరనున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో సీఎం మార్పు ఊహాగానాలే అంటూ సీఎం సిద్ధరామయ్య కొట్టిపారేశారు. కర్ణాటకలో పవర్ షేరింగ్‌పై ఇప్పుడు పవర్ పాలిటిక్స్ నడుస్తున్నాయని రాజకీయ (మిగతా 2లో)

# ధాన్యం కొనుగోళ్ల జోరు

- తుపాను హెచ్చరికల నేపథ్యం
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా
- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో చర్చించిన నాదెండ్ల



**గుంటూరు, నవంబర్ 20 :**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు (మిగతా 2లో)

### నకిలీ సంస్థలకు

# విరాళాలు ఇవ్వద్దు

**టిటిడి ఛైర్మెన్ బీ ఆర్ నాయుడు విజ్ఞప్తి**

**తిరుమల, నవంబర్ 20 :**

భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



### క్రిష్ణమ్మకు చీర, సారె అందించడం

# పూర్వజన్మ సుకృతం

### కుప్పం ప్రజలకు అండగా ఉంటా

### స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ

### రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి

**కుప్పం, నవంబర్ 20 :**

కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ (మిగతా 2లో)



# అమెరికా నుంచి ఆయుధాలు

(మొదటి పేజి (తరువాయి)

నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్–అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజె÷–టైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం–148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

# ధాన్యం కొనుగోళ్ల జోరు

(మొదటి పేజి (తరువాయి)



ంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో రాష్ట్రపతి ముర్ము



తిరుమల, నవంబర్ 20 :

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు....

తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



# ముందే దాచుకున్న అండాలతో గర్భం

(మొదటి పేజి (తరువాయి)

రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

# కర్నాటకలో సిఎం రాజకీయం

(మొదటి పేజి (తరువాయి)

విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్ హైకమాండ్ రాష్ట్రంలో ఎవరిని సీఎం చేయాలనే దానిపై పెద్ద ఎత్తున చర్చలు జరిపింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా ఉన్న డీకే శివకుమార్, గతంలో సీఎంగా పని చేసిన సిద్ధరామయ్య పేర్లు తెరపైకి వచ్చాయి. వాళ్లిద్దరిలో కూడా సీనియర్‌గా ఉన్న సిద్ధరామయ్య వైపు పార్టీ అధిష్టానం మొగ్గు చూపి సీఎంగా పగ్గాలు అప్పగించింది. అయితే ఆ సమయంలో పలు కీలక శాఖలతో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం ప్రమాణస్వీకారం చేసింది. ఆ సమయంలో ఈ ఇద్దరు నాయకుల మధ్య రాజీ జరిగిందనే చర్చ బయటికి వచ్చింది. వీరిద్దరి మధ్య 2.5 ఫార్మిలా సయోధ్య జరిగిందనే చర్చ కూడా జోరుగా ప్రచారం జరిగింది. మొదటి 2.5 ఏళ్లు రాష్ట్రంలో సిద్ధరామయ్య సీఎంగా ఉంటారని, తర్వాత కాలం డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా పని చేస్తారని ఒక రాజీ జరిగిందనే ప్రచారం బయటికి వచ్చింది. అందులో భాగంగా మొదటగా సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని డీకే వర్గం చెబుతుంది. కానీ ఇప్పుడు అనుకున్న సమయం ముగిసిన కూడా సీఎం కుర్చీ శివకుమార్‌కు ఎందుకు ఇవ్వడం లేదనే దానిపై ఆయన వర్గం వాళ్లు ప్రశ్నలు సంధిస్తున్నారు. గత వారమే సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరు కూడా ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వాళ్లిద్దరూ హైకమాండ్ పెద్దలతో విడివిడిగా సమావేశం అయ్యారు. పార్టీ పెద్దలకు రాష్ట్రంలోని పరిస్థితులు, ముఖ్యమంత్రి మార్పు అంశంపై వాళ్లిద్దరూ చర్చించినట్లు సమాచారం. అయితే ఆ సమయంలోనే హైకమాండ్ సీఎం మార్పుపై ఏ విషయం అయినా తామే నిర్ణయం తీసుకుంటామని, ఎవరు కూడా ఎటువంటి ఊహాగాలకు పోవద్దని, దీనిపై ఎక్కడ కూడా మాట్లాడవద్దని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ ఢిల్లీ పర్యటన తర్వాత ఇద్దరు నాయకులు కూడా సైలెంట్‌గా ఉన్నప్పటికి ఇప్పుడు డీకే శివకుమార్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు హస్తినకు బాట పడుతున్నారు. ఈ రాత్రి వాళ్లు బెంగళూరు నుంచి ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను కలిసి డీకే శివకుమార్‌ను సీఎంను చేయాలనే ఒక డిమాండ్‌ను చేసే ఛాన్స్ ఉందని సమాచారం. డీకే వర్గం ఎమ్మెల్యేలు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను కలుస్తారా, లేదంటే రాహుల్ గాంధీని కలుస్తారా అనేది మాత్రం ఇంకా అధికారికంగా బయటికి రాలేదు.

# గడువు విధించలేం




న్యూ ఢిల్లీ, నవంబర్ 20 :

ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

(మొదటి పేజి (తరువాయి)

తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు

# పూర్వ జన్మ సుకృతం

(మొదటి పేజి (తరువాయి)

చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

# బాబు గెలుపు కాపుల చలవే

(మొదటి పేజి (తరువాయి)

స్పష్టం చేశారు. మహానాడును మించి నిర్వహించాలనే ఉద్దేశంతోనే కృష్ణా తీరంలో కాపునాడు పెట్టారని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. రేపల్లెలో కాపు కార్తీక సమారాధన సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ పార్టీల కాపు నేతలు హాజరయ్యారు. వంగవీటి మోహన రంగా కుమార్తె ఆషా కిరణ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ? 'రంగా కుమార్తె రాజకీయాల్లోకి వస్తారో రారో తెలియదు. వారు ఎక్కడున్నా కాపుల ఆశీస్సులు ఉంటాయి. నేను 1989లో గెలవటానికి రంగా హత్య కూడా ఒక కారణం. కాపులు సీఎం అయినా, కాకపోయినా.. ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది అప్పుడప్పుడు నిర్ణయిస్తారు. 1989లో కాంగ్రెస్ గెలవటానికి, గత ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావటానికి కాపులే కారణం. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలో కాపు అభ్యర్థి పోటీలో ఉండాలని కోరుకుంటున్నాను. నేను మాత్రం రేపల్లెకు వచ్చే అవకాశం లేదు. మహానాడును మించి నిర్వహించాలనే ఉద్దేశంతోనే కృష్ణా తీరంలో కాపునాడు పెట్టారు. ఆ కాపునాడు సమావేశాన్ని దేశమే గుర్తించింది. నేను ఎస్ జగన్ కాపు కాస్తున్నట్లు కొంతమంది పొగుడుతుంటే.. మరికొంత మంది తిడుతుంటారు. రంగా హత్యతోనే అప్పటి ప్రభుత్వాన్ని కాపులు దించేశారు' అని అన్నారు.

# బంజారాల భవిత కోసమే

## అఖిల భారత బంజారా సేవా సంఘ్



నల్లమాడ, నవంబర్ 20 :

రాష్ట్ర వ్యాప్తంగా వున్న బంజారాల సమస్యలు తీర్చి బంగారు భవిశ్యత్తునివ్వడం కోసమే అఖిల భారత బంజారా సేవా సంఘ్ ఏర్పడిందని రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు నాయక్ పేర్కొన్నారు. గురువారం నల్లమాడలోని ఆర్డీటి కార్యాలయంలో అఖిల భారత బంజారా సేవా సంఘ్ మండల కమిటీ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నారాయణస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే బంజారాలు ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆలోచననే విరమించుకోవాలన్నారు. బంజారా జాతి బిడ్డల్లో ఎవరైనా సివిల్స్ లాంటి చదువులకై ఢిల్లీకి వెళితే వారికి ఉచితంగా హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. బంజారా జాతి అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రతి తల్లిదండ్రీ తమ బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. చదువు లో రాణిస్తూ ఆర్థికంగా ఇబ్బందులున్న వారికి ప్రోత్సాహాన్నిస్తామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు, వసతిగృహాల్లో ఎటువంటి సమస్య లేకుండా విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి చేస్తుంటామన్నారు. బంజారాలకు ఎటువంటి సమస్య వచ్చినా వెంట అఖిలభారత బంజారా సేవా సంఘ్ వుంటుదని మరచిపోవద్దన్నారు. అన్యాయంగా, అక్రమంగా బజారాలపై ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడినా, ఇతర పెత్తనాలు కొనసాగించినా వెంటనే వారిపై చట్టపరమైన చర్యలకు ముందుంటామన్నారు. ముఖ్యంగా మండలంలోని తాండాలలో వున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం నల్లమాడ మండల కమిటీని ఏర్పాటు చేశారు. 30మందికి పైగా సభ్యులతో అఖిల భారత బంజారా సేవా సంఘ్ మండలాధ్యక్షుడిగా కుటాలపల్లికి చెందిన మహేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా టైల్స్ శీనానాయక్ లతో కలిపి కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరంమండలంలోని రాగానిపల్లి తండా గ్రామానికి రోడ్డు మార్గం లేదన్న విషయం తెలుసుకున్న నాయకులు ఆ గ్రామానికి వెళ్లి రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి గ్రామంలో వున్న సమస్యలతో పాటు గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేసే విధంగా ఢిల్లీలోని ఎస్టీ కమీషన్‌ను కలసి విన్నవిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘ్ రాష్ట్ర, జిల్లా నాయకులు విశ్వనాథ్‌నాయక్, నారాయణనాయక్, దుంగావత్ రాజునాయక్, దుంగావత్ కుల్లాయినాయక్, రాజేంద్ర నాయక్, సేవేనాయక్, బంజారా క్రిష్ణానాయక్, తిరుపాల్‌నాయక్, అంజినేయులునాయక్, దుంగావత్ రవినాయర్, సర్పంచ్ ఆనంద్‌నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు, మండల వ్యాప్త బంజారా బిడ్డలు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి..

**తాడపత్రి, నవంబర్ 20:**
పట్టణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. తాడిపత్రి పట్టణం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గాంధీకట్ట వద్దనున్న పెద్ద కాలువపై మూతసేసి రోడ్డును నిర్మిస్తామని, ఇక్కడ్నుంచి నంద్యాల రోడ్‌లోకి కలుపుతామన్నారు. మున్సిపాలిటీలో నిధులు లేకపోయినప్పటికీ, కొంతమంది దాతల సహాయంతోను, తమ స్వంత నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. ఖచ్చితంగా డిసెంబర్ ఒకటో తేదీ నుంచి పూర్తి స్థాయిలో పనులు మొదలు పెట్టుతామన్నారు. పెద్ద కాలువపై రోడ్డు నిర్మించడంతో డ్రైనేజ్‌లోని మురుగు వ్యర్థాలు, దుర్వాసన లేకుండా శుభ్రంగా ఉంటుందన్నారు. ప్రజలకు దాదాపు మూడు కిలోమీటర్లు మొత్తం చుట్టూతిరగకుండా దూరం తగ్గుతుందన్నారు. పెద్ద కాలువపై రోడ్డు కేవలం ప్రయాణం కోసమే కాకుండా, డ్రైనేజ్ కూడా శుభ్రంగా ఉంచాలనేదే తమ ఉద్దేశ్యమన్నారు. ఖచ్చితంగా 12 నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. పెద్ద కాలువపైనున్న అక్రమ నిర్మాణాలు తొలిగించు కోవాలని యజమానులను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.


పెద్ద కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## సమిత్వ కార్యక్రమంపై అవగాహన

**ఆత్మకూరు, నవంబర్ 20 :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వమిత్వ కార్యక్రమంపై ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సాంకేతిక అంశాల గురించి, ప్రతి ఇంటికి కొలతలు తీయడం, వాటిని వెక్టరైజేషన్ చేయడం మొదలగు వాటి గురించి శిక్షకులు నాజర్, లీలా సాయి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమిత్వ కార్యక్రమంపై శిక్షణ ఇస్తున్న ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ .హాజరైన సిబ్బంది

## పట్టణంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటన

**తాడిపత్రి, నవంబర్ 20:**
పట్టణంలోని నందలపాడులో గురువారం సాయంత్రం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. వార్డులోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు సమస్యలను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎక్సఫిసియో మెంబర్లు, జేసీ అనుచరులు పాల్గొన్నారు.


వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి


ఆటోవాలాతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి భస్మాభిషేకం

**తాడిపత్రి నవంబర్ 20:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక దేవాలయం దక్షిణ కాశీగా భక్తులచే కొనియాడబడుతున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీకమాసం 30వ రోజున గురువారం కార్తీక అమావాస్య పునస్కరించుకొని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి భస్మాభిషేకం గావించారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, ఇతర అభిషేకాలు, దశావిధ హారతులు, విశేష పూజలు గావించిన అనంతరం శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామికి అత్యంత భక్తిశ్రద్ధల నడుమ పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉజ్జయిని తరహాలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి భస్మాభిషేకం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

**ఆధ్యాత్మిక ఫలసిద్ధికి కార్తీక అమావాస్య..**
కార్తీకమాసాన్ని ఆధ్యాత్మిక సాధనకు అనుకూలంగా భావిస్తారని, నేటితో ఈ కార్తీకమాసం ముగుస్తుందని, వివిధ కారణాల వల్ల ఈ మాసంలో కార్తీక దీపారాధనలు చేయలేక పోయినవారు, కార్తీక అమావాస్య రోజున దీపారాధన చేస్తే శుభఫలితాలు ఉంటాయని అర్చకులు రవి శర్మ స్వామి తెలిపారు.



సుందర పుష్పాలంకరణలో కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి భస్మామిభిషేకం

## విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని చదవాలి

### ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

**పామిడి, నవంబర్ 20:**
విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని చదవాలని టిసి ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం వెంకటలక్ష్మి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ్, గ్రంథాలయ కమిటీ సభ్యులు గాది లింగగౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14న ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదువే భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలన్నారు. చదువే అన్నింటికీ మూలమని చదువు లేకపోతే బ్రతుకులన్నీ సున్నాగానే మిగిలిపోతాయని


విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి

తెలియజేస్తూ విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు విద్యనందించిన గురువులకు మంచి గుర్తింపును తీసుకురావాలని కోరారు. గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతిఒక్కరూ గ్రంథాలయంలోని పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇదిలావుండగా గ్రంథాలయాన్ని వస్తున్న 10 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు సోమశేఖర్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, సురేష్, సుబ్రమణ్యం, గ్రంథాలయ పాఠకులు, ఆయాపాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుజ్‌లాన్-సాహస్ సామర్థ్యాన్ని పెంపొందించే సమావేశం

**బెళుగుప్ప, నవంబర్ 20:**
బెళుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సుజ్‌లాన్ ఫౌండేషన్ మద్దతుతో, సాహస్ సంస్థ అమలు చేస్తున్న బెళుగుప్ప ప్రగతి పథం ప్రాజెక్ట్‌లో భాగంగా సామర్థ్యాన్ని పెంపొందించే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాహస్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్, సూపర్వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్ద వ్యర్థాల వర్గీకరణ (తడి మరియు పొడి) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వ్యర్థాలను పంచాయతీ వాహనానికి అప్పగించాలి అని సూచించారు. వేస్ట్ సేగిరిగేషన్ గేమ్ మరియు తడి చెత్త మరియు


సమావేశంలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు


సమావేశంలో మాట్లాడుతున్న సాహస్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేష్

పొడి చెత్త గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. తడి మరియు పొడి వ్యర్థాలను విడిగా సేకరించడం వల్ల తడి వ్యర్థాలు కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా ఉపయోగపడతాయని,పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగం చేయవచ్చని వివరించారు.అలాగే మిశ్రమ వ్యర్థాలను ఇవ్వడం వల్ల రోడ్డు పక్కన చెత్త కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుందన్నారు.దీంతో దోమలు, ఈగలు, ఎలుకలు వంటి కిటకాలు పెరిగి సంక్రమణ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం మరియు భూగర్భజల కలుషితం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, స్వయం సహాయక సంఘాల మహిళలు సుజలాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

**యాడికి, నవంబర్ 20 :**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం యాడికి గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సచివాలయ సిబ్బంది సూర్యనారాయణ, ఉపాధ్యాయులు కొత్తరాయుడు, వనజ, ముని, మాధవి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం, ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు అని, పుస్తక నిలయాలు అని, ప్రతి ఒక్కరూ వచ్చి గ్రంథాలయంలో పుస్తకాలు చదువుకోవాలి అన్నారు. పుస్తకం చదవడం వల్ల ఎంతో జ్ఞానం వస్తుందన్నారు. ఉపాధ్యాయులు కొత్తరాయుడు మాట్లాడుతూ చినిగిన చొక్కానైనా వేసుకో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న నానుడిని నిజం చేస్తూ ప్రతిఒక్కరు పుస్తకం కొనుక్కోవాలని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరిగింది. వ్యాస రూప పరీక్షలో గెలిచిన ఎస్ మనహకి ప్రథమ


విద్యార్థులకు గ్రంథాలయం గురించి వివరిస్తున్న సచివాలయ అధికారి

బహుమతి, జువికకు రెండో బహుమతి, సౌజన్యకు మూడో బహుమతి అందించారు. అలాగే డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన గౌస్‌కు ప్రథమ బహుమతి, హరిణకి రెండవ బహుమతి, భరణికి మూడో బహుమతి అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచారు.




విద్యార్థులకు బహుమతి ప్రధానం చేస్తున్న గ్రంథాలయ అధికారి మధుసూదన్

## హజ్ యాత్రలో దుర్మరణం పాలైన ముస్లింలకు సంతాపం

**తాడిపత్రి, నవంబర్ 20:**
హజ్ యాత్రలో భాగంగా సౌదీ అరేబియాలో దుర్మరణం పాలైన భారతీయ ముస్లింలకు భారతీయ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది పివి ప్రతాపరెడ్డి నివాసంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ హజ్ యాత్రకు వెళ్లిన భారతీయ ముస్లింలు మక్కా నుంచి మదీనాకు వెళ్తున్నప్పుడు ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటనలు దాదాపు 45 మంది దుర్మరణం చెందారని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కమిటీ, బూత్ అధ్యక్షులందరు కలిసి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించామని తెలిపారు.


మృతులకు సంతాపం తెలుపుతున్న బీజేపీ నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

అనంతరం ఆత్మ నిర్భారత్ కార్యక్రమంలో భాగంగా స్వయం సమృద్ధి భారత్ ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమం గురించి తెలియజేస్తూ దానికి సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లను కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులకు అందజేశామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కొల్లూరు శేషఫణి, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్న రంగనాయకులు, ప్రధాన కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులు వంశీ, పట్టణ దళిత మోర్చ అధ్యక్షుడు రంగా, యువమోర్చ అధ్యక్షుడు మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అమరవతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు అమరవాణి, కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ముచ్చుకోట రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, నవంబర్ 20:**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట రిజర్వాయర్‌ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం పరిశీలించారు. పిఎబిఆర్ నుంచి వస్తున్న నీటి ఫ్లో గురించి అధికారులతో చర్చించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముచ్చుకోట రిజర్వాయర్‌ని నింపుతామని రైతులకు తెలియజేశారు. అనంతరం పుట్లూరు మండలం కొండాపురంలోని తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ షటర్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


అగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, నవంబర్ 20 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గురువారం మాదన శంకరయ్య, భూలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు కుటుంబం కార్తీకమాసం శుభ సందర్భం, శంకరయ్య ఆరోగ్యంగా ఉండాలని ఆశ్రమంలోని పెద్దలకి అన్నదానం నిర్వహించారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలో ఉన్న వారికి ధన్యవాదాలు తెలిపారు.


యాడికి పంచాయితీ సమావేశం నిర్వహించిన దృశ్యం

## పంచాయతీ కార్యవర్గ సమావేశం వాయిదా

**యాడికి, నవంబర్ 20 :**
యాడికి పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన గ్రామపంచాయతీ పాలకమండలి ప్రత్యేక సమావేశం వాయిదా వేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో, ఇన్చార్జి ఈవో శశికళ ఓ ప్రకటనలో తెలిపారు. సర్పంచు ఇతర పాలకమండలి సభ్యులు గైర్హాజరవడంతో సమావేశం వాయిదా వేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## శ్రీసద్గురు నారాయణస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక అమావాస్య పూజలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు..

**బెళుగుప్ప, నవంబర్ 20:**
బెళుగుప్ప మండలం పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో కొలువైన శ్రీ సద్గురు నారాయణస్వామి ( తాతయ్య) ఆలయంలో ప్రస్తుత పీఠాధిపతి సూర్యనారాయణస్వామి, లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కార్తీక అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సద్గురు నారాయణస్వామి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, ఆకు పూజ నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ సద్గురు నారాయణస్వామి ( తాతయ్య)


నారాయణప్పను పరామర్శిస్తున్న టిడిపి కన్వీనర్ నాగరాజు

## టిడిపి సీనియర్‌నేత నారాయణప్పను పరామర్శించిన నాగరాజు

**రోళ్ల, నవంబర్ 20 :** మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీ ఎల్లోటి గ్రామం సీనియర్ నాయకుడు నారాయణప్ప ద్విచక్ర వాహనం లో వెళ్లుతూ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రి లో చికిత్స లు పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అతనిని గురువారం మడకశిర మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, వైబీ హళ్లి రవీంద్ర రెడ్డి,పెద్ద మూర్తి,కదిరి నరసింహామూర్తి,మధుసూదన్ నాగభూషణం,నరసన్న,ఎల్లోటి రంగనాథ్, మల్లికార్జున్ మోహన్,శివప్ప,మారుతీ, తదితరులు పరామర్శించారు.

## పుట్టపర్తి నుండి హిరియూర్ వరకు జాతీయ రహదారి 44తో అనుసంధానించండి

### కేంద్ర మంత్రి గడ్కరీకి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు వినతి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరి ..

**రోళ్ల, నవంబర్ 20 :** పుట్టపర్తి నుండి పెనుగొండ, మడకశిర, గుడిబండ, అమరాపురం మండలాల మీదుగా 160 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి-44కు కర్ణాటకలోని హిరియూర్ వరకు అనుసంధానించాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని మడకశిర


కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు


కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసిన కేంద్రమంత్రి గడ్కరీని మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్ ఎమ్మెల్యేలు ఎం.ఎస్.రాజు, పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఇతర నాయకులు కలిశారు. రోడ్లను అనుసంధానించాలని కోరుతూ నితిన్ గడ్కరీకి ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్ల సమస్యలను గడ్కరీకి వివరించారు. తమ వినతిపత్రాన్ని పరిశీలించాలని, తమ ప్రాంతం ప్రజల కోరికను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎన్టీఆర్ గృహ పథకం లబ్ధిదారుల జియో ట్యాగింగ్

**అగళి, నవంబర్ 20 :** మండల పరిధిలోని ఇరిగేపల్లి గొల్ల హట్టి మధూడి గొల్ల హట్టి గ్రామాల్లో గురువారం స్థానిక నాయకులు మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలం గుర్తించడం కోసం జియో ట్యాగ్ చేసారు. ఈసందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలోని పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అన్నారు.ఇందులో భాగంగానే ఇళ్లు లేని నిరుపేదలకు త్వరలోనే ఇళ్లు మంజూరౌతాయి అని అన్నారు.ఇంటి కోసం నమోదు చేసుకున్న జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారులు ఈనెల 30 లోపు ఇంటిస్థలాల కోసం జియో ట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక టిడిపి నాయకులు రెడ్డప్ప కార్యకర్తలు లబ్ధిదారులు వున్నారు.


సచివాలయ సిబ్బందితో కలిసి జియో ట్యాగింగ్ చేస్తున్న నాయకులు

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి.. మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు..

**అమరాపురం, నవంబర్ 20:** మడకశిర పట్టణంలోని ఎం.ఎల్.ఎ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అమరాపురం మండల కన్వీనర్ దేవగనపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఆధార్ నెంబరు, ఫోన్ నెంబర్లను తప్పకుండా నమోదు చేసి ఫిర్యాదులను అందజేయాలని అన్నారు.





## 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ

### మండల వ్యవసాయ అధికారి నాగరాజు..

**అగళి, నవంబర్ 20 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అగళి మండలంలో 80 శాతం రాయితీతో ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగరాజు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో నాగరాజు మాట్లాడుతూ గురువారం అగళి మండలానికి 250 క్వింటాళ్ల ఉలవలు వచ్చాయన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో పంపిణీకి సిద్ధంగా ఉంచామని తెలిపారు. 10 కేజీల బస్తా పూర్తి ధర రూ. 560కు గాను 80 శాతం రాయితీ రూ.448 కాగా రైతు వాటా 20 శాతం రూ. 112 చెల్లించి తీసుకోవచ్చు అని అన్నారు. ఉలవలు పంట పప్పు ధాన్యాలకి సంబంధించింది కాబట్టి దీన్ని విత్తడం ద్వారా నేలలో నత్రజని శాతం అనేటువంటిది పెరుగుతుందన్నారు. అదేవిధంగా నేలల్లో ఉండే వివిధ రకాల పోషకాలు కూడా మొక్కకు లభ్యమయ్యే అవకాశం పెరిగి నేల సారం కూడా పెరుగుతుందని తెలిపారు.కాబట్టి అవసరమైన రైతులు మాత్రమే ఈ ఉలవలను తీసుకొని పంట వేసి ఈ రబీ సీజన్ లో కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సీడ్ తీసుకొని వేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి పథకాలకి అనర్హులు అయ్యే అవకాశం ఉంది కాబట్టి నిజంగా అవసరమైన రైతులు మాత్రమే తీసుకొని పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాలి అని అన్నారు. ఉలవలు కావలసిన రైతులు పొలం పట్టాదారు పాస్ బుక్,


రైతులకు విత్తన ఉలవల పంపిణీని ప్రారంభిస్తున్న మండల నాయకులు

ఆధార్ కార్డు, ఆధార్‌కు అను సంధానం అయిన నెంబర్ ఫోన్ వెంట తీసుకురావాలన్నారు.ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి, ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లికార్జున, రైతులు నాగప్ప, మల్లికార్జునప్ప, రంగనాథప్ప,రైతు సేవ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**బత్తలపల్లి, నవంబర్ 20:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి.గురువారం వారోత్సవాల భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి, విద్యాధరి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, డిజిటల్ గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నేటి నుండే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.గ్రంథాలయాల పట్ల అవగాహన, చదువరులకు పెంచడం లక్ష్యంగా వారోత్సవాలలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు వారోత్సవాలకు గ్రంథాలయానికి రావడం మాత్రమే కాదని సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధరి పాఠశాల ఉపాధ్యాయులు మాధవి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


ముగింపు వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులతో గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి

## కొత్త ఇళ్ల నిర్మాణానికి జియో ట్యాగింగ్

**అమరాపురం, నవంబర్ 20:** మండల పరిధిలో ఆలధపల్లి పంచాయతీలో గురువారం సచివాలయం అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జియో ట్యాగ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మండల కో కన్వీనర్ కనకనపల్లి మంజు తారక్, మాజీ సర్పంచ్ పాండు తదితర నాయకులు ఇళ్ల కోసం ఆన్లైన్ చేసుకున్న లబ్ధిదారులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆలదపల్లి పంచాయతీ పరిధిలో మంజూరైన కొత్త ఇల్లు నిర్మించుకునే స్థలం వద్దకు వెళ్లి జియో ట్యాగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ శాంతా కుమార్ తో పాటు పంచాయతీ కన్వీనర్ యంజేరప్పా, మాజీ సర్పంచ్ చంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు, రామకృష్ణప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు


ఇళ్ల నిర్మాణానికి జియో ట్యాగ్ చేస్తున్న దృశ్యం

## తక్కువ ప్రీమియంతో రూ.2 లక్షల బీమా

### ఆర్డిటీ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం .. పీఎంఎస్బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై పథకాలపై అవగాహన.. జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్ రెడ్డి ..

**బత్తలపల్లి, నవంబర్ 20:** బత్తలపల్లి ఆర్డిటి కేంద్రంలో జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ప్రజలకు ముఖ్యమైన బీమా, పెన్షన్ పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలో కేవలం 20 రూపాయల ప్రీమియంతో 18 నుండి 70 వయస్సు మధ్య గల వారు నమోదు చేసుకొని రెండు లక్షల ప్రమాద బీమా ప్రయోజనం పొందవచ్చునని, అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన లో 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయసుగల వారు 346 రూపాయలు ప్రీమియం నమోదు చేసుకుంటే సహజ మరణం జరిగిన సందర్భంలో రెండు లక్షల ప్రయోజనం అందుతుందని వివరించారు. అలాగే అటల్ పెన్షన్ యోజన గురించి మాట్లాడుతూ 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసుగల వారు ఈ పథకంలో చేరి భవిష్యత్తులో నెలకు 1000 రూపాయల నుండి 5000 వరకు గ్యారెంటీడ్ పెన్షన్ పొందవచ్చునని



ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్ రెడ్డి

తెలియజేశారు.

అనంతరం ట్రైనర్ రామాంజనేయులు మాట్లాడుతూ ఇప్పుడున్న ఆధునిక కాలంలో చదువుకున్న వారే ఎక్కువ సైబర్ నేరాలకు గురవుతున్నారని, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించి,సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్లకు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నాగభూషణ రామకృష్ణ మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వర్షిత ఎంపిక

**బత్తలపల్లి(తాడిమర్రి), నవంబర్ 20:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తాడిమర్రి మండల కేంద్రమైన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినీ పి. వర్షిత ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరుణ తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో పీడీ అమరాంజనేయులు, పీఈటీ ప్రతాపరెడ్డితో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అనంతపురంలోని జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి పోటీలో మన పాఠశాలకు చెందిన వర్షిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థినీ ఎంపిక పట్ల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపధ్యాయినీ, ఉపాధ్యాయులు వర్షితను అభినందించారు.


రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు ఎంపికైన విద్యార్థిని వర్షితతో ఉపాధ్యాయులు

## 30లోగా జియో ట్యాగ్ పూర్తి చేసుకోండి

### వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్..

**అమరాపురం, నవంబర్ 20:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇంటి స్థలాలను పంచాయతీ పరిధిలోని సచివాలయ సిబ్బంది తో జియో ట్యాగ్ పూర్తి చేసుకోవాలని అమరాపురం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ తెలిపారు.



## బాలల హక్కులను పరిరక్షించాలి

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్..

**రోళ్ల, నవంబర్ 20 :** అంతర్జాతీయ బాలల హక్కుల తీర్మాన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.హరిప్రసాద్ స్వీయ రచన చేసిన పాట పాడి అలరింపజేశారు. ఈ సందర్భంగా చోళ సముద్రం ప్రాథమిక పాఠశాలలో హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బాలల హక్కులు పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు ఇంకను బాలల హక్కులు పరిరక్షిస్తే మానవ హక్కులు కాపాడినట్లేనని హరిప్రసాద్ పిలుపునిచ్చారు. హరిప్రసాద్ పాడిన బాలల హక్కులు బాల కార్మికుల పాటలు అందరిని ఆకర్షించాయి ఆలోచింపజేశాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత అనిత పాల్గొన్నారు.

ఓ బాల కార్మికుడి గుండెచప్పుడు...
బాల్యం బలి చేయొద్దు భావితరాన్నీ మసి చెయ్యొద్దు.
బండలతోనే జత చేసి
బ్రతుకు బండిని ఈడ్చాను


బాలల హక్కులు పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్



బాలల హక్కుల గీతం పాడుతున్న హరిప్రసాద్

కంకరతోనే స్నేహం చేసి చదువుకు దూరం అయ్యాను అందుకే పిల్లలు ...
బాల్యం బలి చేయొద్దు భావితరాన్ని మసి చేయొద్దు
సుత్తి పారలు చేతిలో పట్టి చమటనే కార్చాను
పలక బలపం తయారుచేసి రాయలేకపోయాను
అందుకే పిల్లలు ...
బాల్యం బలి చేయొద్దు భావితరాన్ని మసి చేయొద్దు
బాల్యం బలి చేయొద్దు భావితరాన్ని మసి చేయొద్దు..



## రామకృష్ణప్ప మృతికి సంతాపం

**రోళ్ల, నవంబర్ 20 :** మడకశిర పట్టణం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తండ్రి రామకృష్ణప్ప అనారోగ్యంతో గురువారం మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మృతుడు రామకృష్ణప్ప పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కౌన్సిలర్ నాగేంద్ర, నాగరాజు ,గంగాధర్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.


పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

## మాజీ మంత్రి గీతారెడ్డికి సన్మానం

**పుట్టపర్తి, నవంబర్ 20:** పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు విచ్చేసిన మాజీ మంత్రి గీతారెడ్డిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. గీతారెడ్డికి బాబా చిత్రపటాన్ని బహూకరించారు.



## నేటి నుండి విత్తన ఉలవల పంపిణీ

### వ్యవసాయ అధికారిణి భారతి..

**తనకల్లు, నవంబర్ 20:** తనకల్లు 1, 2వ రైతు సేవా కేంద్రాలతో పాటు చీకటిమనిపల్లి, ఈతోడు, బొంతలపల్లి, గేమేనాయక్ తండా, కోటపల్లి, మలిరెడ్డిపల్లి రైతుసేవా కేంద్రల పరిధిలోఉన్న రైతులకు శుక్రవారం నుండి ప్రత్యామ్మాయ విత్తన ఉలవలు ఎనభై శాతం సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికారిణి భారతి తెలిపారు. విత్తనాలు క్వింటల్ ధర రూ.5,600 కాగా సబ్సిడీ రూ. 4,480 వర్తిస్తుందని తెలిపారు. రైతులు పట్టాదార్ పాస్ బుక్కు , ఆధార్ కార్డు, మొబైల్ తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారిణి భారతి తెలిపారు.



# వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

## తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
వీఆర్ఏలకు పే స్కేల్ వేతనాలను అమలు చేయాలని గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, గ్రామ సేవకుల సంఘం మండల నాయకులు రమేష్, నరసింహులు, భీమన్న మాట్లాడుతూ గ్రామ సేవకులు ఏళ్ల తరబడి చాలీ చాలని వేతనాలకు పని చేస్తున్నారని గుర్తు చేశారు. పాలకులు మారినా గ్రామ సేవకుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వీఆర్ఏలను వీఆర్వోలుగా, రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఏళ్లుగా నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలన్నారు. అటెండర్, నైట్ వాచ్ మ్యాన్ కోటాను 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అక్రమ నైట్ డ్యూటీలు, అటెండర్ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. రీ సర్వే పేరుతో వీఆర్ఏలను ఇతర గ్రామాలకు కేటాయించిన డ్యూటీలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకులు చిన్న నరసయ్య, నాగప్ప, పెద్ద మహదేవ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోసిగి, నవంబర్ 20 :**
గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జనరల్ నాలెడ్జ్ , పరిజ్ఞానం, పెంపొంచుకోవాలని కోసిగి గ్రంథాల అధికారి దుల్లయ్య పేర్కొన్నారు. గురువారం నాడు కోసిగిలోని సంతమార్కెట్ లో గల గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. గ్రంథాల య వారోత్సవాలు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్రీడాపోటీలు, వ్యాసరచన ,వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాల్లో లభించే అన్ని రకాల పుస్తకాలను వినియోగించుకోవాలన్నారు. ఉన్నత చదువులు గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి కేజీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం సువర్ణ, అశ్విని ,రాజేశ్వరి భారతి లతోపాటు అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న కోసిగి గ్రంథాలయ అధికారి దుల్లయ్య

# నాన్ లోకల్ సమస్యపై పోరాడాలని వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 20:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ఠ పథకం ద్వారా ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులను లోకల్ విద్యార్థులుగా గుర్తించేందుకు పోరాడాలని ఏపీ శ్రేష్ఠ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మిగనూరులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రేష్ఠ పథకం తల్లిదండ్రులు మాట్లాడుతూ 2022 సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ఠ పథకం ఎస్సీ విద్యార్థులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 20 తో వరుసగా నాలుగు సంవత్సరాలు రాష్ట్రంలో చదవాలని నిబంధనల ప్రకారం ర్యాంకులు ఆధారంగా ఆయా రాష్ట్రాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చిన విధంగానే శ్రేష్ఠ పథకం ద్వారా ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులకు స్థానికత వర్తింప చేయాలనీ డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి లేఖ రాసినట్టు తెలిపారు. ఎస్సీ పేద విద్యార్థులకు అన్యాయం జరగకుండా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు అబ్దుల్ రజాక్, ప్రభు, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, శ్రేష్ఠ విద్యార్థుల తల్లిదండ్రులు భీమన్న తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# తాగునీటి బోరు కేబుల్ వైర్ చోరీ

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామ శివారుల్లో తాగునీటి బోరు వద్ద కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, వైసీపీ నాయకులు మూకిరెడ్డి మాట్లాడుతూ తాగునీటి బోరు వద్ద పలుమార్లు కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకొని పోయారన్నారు. దీనిపై పెద్దకడబూరు పోలీసు స్టేషన్ లో పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు. అయినా ప్రతిసారి తాగునీటి బోరు వద్ద కేబుల్ వైర్ చోరీ జరుగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కేబుల్ వైర్ చోరీని అరికట్టాలని డిమాండ్ చేశారు.



తాగునీటి బోర్‌ను పరిశీలిస్తున్న వైసీపీ నేత మూకిరెడ్డి , కేబుల్ వైర్ చోరీ చేసిన దృశ్యం



శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి మూల విరాట్. స్వామికి ప్రత్యేక పూజలు ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి దేవాలయం

## కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారం

# శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి

### నేడే శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి రథోత్సవం

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన శ్రీ వ్యాసరాయల ప్రతిష్ఠిత శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలుగొందుతున్నారు. గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి జలాభిషేకం, పుష్పాలంకరణ, ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. హనుమ అలంకారం చేసి అభిషేకించారు. అమావాస్య సందర్భంగా స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమం జరిగింది. శుక్రవారం పాడ్యమి సందర్భంగా శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామిని భీమసేన అలంకారము చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం సుందరంగా అలంకరించిన స్వామివారి రథంపై సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి అశేష భక్తవాహిణి నడుమ రథోత్సవం కన్నుల పండుగగా జరుగును. కావున చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి కోరారు.



ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి



శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి రథం

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి..

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదోని డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎల్సీడీసీ ( లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్) ప్రోగ్రాం మరియు సర్వే ఎలా ఉందో తెలుసుకోవడానికి తనిఖీ నిర్వహించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డ్స్ మరియు డెలివరీ రికార్డులును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తగా ఫీవర్ సర్వే క్యాంపులను పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ఫిర్దోస్, డాక్టర్ కేజియా, సిహెచ్ఓ ఆదినారాయణబీ పీహెచ్ఎం సుశీల, సూపర్వైజర్లు కిషోర్, లక్ష్మీనరసమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి



పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి

# జాతీయస్థాయికి ఎంపికైన కోసిగి విద్యార్థులు

**కోసిగి, నవంబర్ 20:**
కోసిగిలోని ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల చైర్మన్ లక్ష్మీ నారాయణ, ప్రిన్సిపాల్ సుందర్ కుమార్, అధ్యాపకుల బృందం తల్లిదండ్రులు కలసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ కుమార్ మాట్లాడుతూ కోసిగి ఏపీ మోడల్ పాఠశాలలో ఫస్ట్ ఇయర్ ఇంటర్ చదువుతున్న రాకేష్, విశ్వాస రావు లు స్కౌట్స్ లోనూ, 10 వ తరగతి చదువుతున్న శిరీషా, ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి చదువుతున్న హార్సియా తబిసూన్ లు గైడ్స్ లో ఎంపికైనట్లు ఆయన తెలిపారు ఎంపికైన విద్యార్థినీ,విద్యార్థులు ఈ నెల 23 వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో గోల్డన్ జూబ్లీ జాంబూరి కార్యక్రమంలో జాతీయస్థాయిలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమముకు మన దేశ ప్రధానమంత్రి గౌరవ నరేంద్రమోడీ హాజరు కానున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతమైన కోసిగి నుండి మొట్ట మొదటిగా జాతీయస్థాయిలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమంలో పాల్గొననున్నడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, అధ్యాపకుల బృందం రాజశేఖర్, గోపి లక్ష్మి ప్రవీణ, కృష్ణ వేణి, గైడ్స్ టీచర్ రాజేశ్వరి పాల్గొన్నారు.




స్కౌట్స్ అండ్ గేట్స్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన కోసిగి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు

# గద్వాల సోమన్నకు 'బాలబంధు శ్రీ సమతారావు' అవార్డు ప్రదానం

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్నను 'బాలబంధు శ్రీ సమతారావు' అవార్డు వరించింది. శాఖా గ్రంథాలయం, అలపాటి కళావతి రవీంద్ర పీఠం మరియు ఫౌండేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ తెనాలి వారు బాలసాహిత్యంలో కవి సోమన్న విశేష కృషికిగాను ఈ అవార్డును గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో తెనాలిలో అందజేశారు. అనంతరం సోమన్న విరచిత "పాలపిట్ట" పుస్తకం ఈ సంస్థ అధ్యక్షులు సహజ కవి డా.అయినాల మల్లేశ్వరరావు, పుర ప్రముఖుల చేతుల మీదుగా అవిష్కరించారు. కృతికర్త గద్వాల సోమన్నను ఘనంగా సత్కరించారు. అవార్డు గ్రహీత గద్వాల సోమన్నను ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.




కవి గద్వాల సోమన్న రచించిన పాలపిట్ట పుస్తకం



కవి గద్వాల సోమన్నకు బాలబంధు శ్రీ సమతారావు అవార్డును అందజేస్తున్న దృశ్యం



శ్మశాన వాటికలో ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం

# శ్మశాన వాటికలో ముళ్ల కంపలు తొలగింపు

**పెద్దకడబూరు, నవంబర్ 20 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామ శివారుల్లోని శ్మశాన వాటికలో ముళ్ల కంపలు పెరిగిపోయాయి. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గురువారం శ్మశాన వాటికలో పేరుకుపోయిన ముళ్ల కంపలను జేసీబీ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్మశాన వాటికలో ముళ్ల కంపలు జేసీబీ ద్వారా తొలగించామన్నారు. గ్రామ ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పని చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



ఏనుగుల దాడులతో ధ్వంసమైన వరి పంట

# ఏనుగుల సంచారం.. భయాందోళనలో రైతులు

**రామకుప్పం,నవంబర్ 20:**
మండలంలోని ననియాల,పచ్చారు మాకులపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో జంట ఏనుగులు సంచరిస్తూ స్థానిక రైతులను భయాందోళన గురిచేస్తున్నాయి. అత్యధికంగా వరి పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేస్తున్నాయి. ఏనుగులను లోతట్టు ప్రాంతానికి మళ్లించేందుకు విశ్వ ప్రయత్నం చేసి విఫలమవుతున్నారు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కుంకీ ఏనుగులు జయంత్, వినాయకలను తీసుకొచ్చి పండలపై దాడి చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# నారా భువనేశ్వరి పర్యటన విజయవంతం చేయండి

### టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ

**రామకుప్పం, నవంబర్ 20:**
సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ కార్యదర్శి కామరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు విజలాపురం పెద్ద చెరువు వద్ద జలహారతి, అనిగనూరులో వాసవి కళ్యాణమండపం లో మహిళలతో ముఖాముఖి, బళ్ళలో మహిళలతో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# జిల్లా స్తాయి యువజనోత్సవాల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**పాతపట్నం, నవంబర్ 20:**
పాతపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి విద్యార్థిని ప్రీతి మజ్జి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు సెట్ శ్రీ , శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు లో కథా రచన విభాగంలో ప్రతిభ చూపి తృతీయ బహుమతి పొందడం, ముఖ్యంగా విద్యార్ధిని హిందీ భాషలో కథను వ్రాసి ఉత్తమ ప్రతిభ చూపించడం పట్ల విద్యార్థిని ని మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద రావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు..గురువారం నాడు పాఠశాల అసెంబ్లీలో ప్రీతి మజ్జికు ప్రశంసాపత్రం, జ్ఞాపికను, ప్రిన్సిపల్ రత్నకుమారి, మరియు తరగతి ఉపాధ్యాయులు అప్పలరాజు చేతులు మీదుగా బహుకరించారు.



ఇంటర్ విద్యార్థిని పీతి మజ్జిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



లక్ష్మీ నర్సు పేటలో బాలల హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## బాలల హక్కులపై అవగాహన ర్యాలీ

**ఎల్ఎన్ పేట, నవంబర్ 20:**
లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం, నషా ముక్త్ భారత్ అభియాన్ ( మాదక ద్రవ్యాల రహిత) కార్యక్రమాలు నిర్వహించారు బాలల హక్కుల పరిరక్షణ వేదిక, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామం లో నిషాముక్త్ భారత్ బాలల హక్కుల పరిరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్.డా.ఎం.కె.మిశ్రో ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి,వి ఆర్ ఓ రమణమ్మ ఉపాధ్యాయులు ఎన్.రామారావు,పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్, నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ కేసులో వ్యక్తి అరెస్టు

**పాతపట్నం, నవంబర్ 20:**
పాతపట్నం మండలం బొమ్మిక గ్రామానికి చెందిన యడ్ల ప్రవీణ్ కుమార్, సాయికుమార్ అనువారికి ఉద్యోగాలు వేయిస్తానని సారవకోట మండలం చిన్న గుజ్జువాడ గ్రామస్తులు ప్రస్తుతం శ్రీకాకుళం విశాఖ ఏ కాలనీలో నివాసం ఉంటున్న కొండాల లోకేశ్వరరావు, మోహన్ రావు నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ తయారు చేసి బాధితులు వద్ద నుండి 8 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసిన కేసులో సదరు కొండాల లోకేశ్వరరావును పాతపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే.మధుసూదన్ రావు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా పాతపట్నం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సిఐ దస్తగిరి ..

**ముద్దనూరు, నవంబర్ 20:**
మహిళలకు వారి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు చట్టాలపై అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ దస్తగిరి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు, వారికి హక్కులు ఉన్న వాటిపై అవగాహన లేక, ఉన్నారని చట్టాల హక్కులపై అవగాహన కలిగి ఉండడానికి ఇలాంటి కార్యక్రమాలు పోలీసులు నిర్వహిస్తూ మహిళల రక్షణకు ఇలాంటి అవగాహన సదస్సు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న సిఐ దస్తగిరి


## హర్యానా స్పీకర్ హరీందర్ కళ్యాణ్‌కు స్వాగతం

**పుట్టపర్తి, నవంబర్ 20:**
పుట్టపర్తి సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలకు విచ్చేసిన హర్యానా స్పీకర్ హరీందర్ కళ్యాణ్‌ను గురువారం శాంతి భవనం వద్ద ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల పట్ల హర్షం

*సీనియర్ నాయకులు నంద గోపాల్ రెడ్డి..*
*మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..*

**అట్లూరు, నవంబర్ 20:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో రైతుల ఖాతాలో రూ.7000 జమ చేయడంపై అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల.నంద గోపాల్ రెడ్డి, అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డిలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నగదును జమ చేయడం ఎంతో ఆనందం కలిగిందని రైతులు తెలిపారు. బుధవారం కడప జిల్లా పెండ్లిమర్రిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు రైతులతో కలిసి నిధులు విడుదల చేశారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.





# సిక్కోలు పుస్తక మహోత్సవం-2025

### ఆకట్టుకున్న తెలుగు పండిట్ పి. శ్రీనివాసరావు ప్రసంగం..

**పాతపట్నం నవంబర్ 20**
శ్రీకాకుళంలో జరుగుతున్న సిక్కోలు పుస్తక మహోత్సవం-2025 ముగింపు కార్యక్రమం గురువారం నాడు జ్ఞానవెలుగులతో కళకళలాడింది. మహోత్సవ నిర్వహకుల ఆహ్వానం మేరకు పాతపట్నం సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్‌కు చెందిన తెలుగు పండిట్ పి. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని సాహిత్యప్రియుల హృదయాలను ఆకట్టుకున్నారు. సభను ఉద్దేశించి మాట్లాడిన శ్రీనివాసరావు "పుస్తకం హస్తభూషణం%ొ% మనిషి చేతికి వచ్చే అత్యంత విలువైన అలంకారం పుస్తకమే" అని వ్యాఖ్యానించారు. జ్ఞానాన్నిచ్చే గ్రంథాల ప్రాముఖ్యతను వివరించేందుకు "చినిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం ఒకటి కొనుక్కో" అని చెప్పిన కందుకూరి వీరేశలింగం పంతులు మాటలను గుర్తుచేసి సభలో చప్పట్లు కొట్టించారు. తరువాత ఆయన రచించిన "పుస్తకాలు పిలుస్తున్నాయి%ొ% అక్షరాలు స్వాగతిస్తున్నాయి" కవితను వేదికపై వినిపించగా శ్రోతలు అభినందనలు వ్యక్తం చేశారు. తెలుగు భాష, తెలుగు కవులు, పండితుల సేవలను కొనియాడుతూ, పుస్తక పఠనం యువతలో అలవాటుగా మారాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాహితీ ప్రేమికులు, అధ్యాపకులు, పాఠశాల ప్రతినిధులు పండిట్ పి.శ్రీనివాసరావును సత్కరించి అభినందనలు తెలియజేశారు. సిక్కోలు పుస్తక మహోత్సవం ముగింపు సందర్భంగా జరిగిన ఈ సమావేశం సిక్కోలు పుస్తక మహోత్సవం - 2025లో తెలుగు పండిట్ శ్రీనివాసరావు సందేశం ఆకట్టుకున్న సభ "పుస్తకం హస్తభూషణం%ొ% అక్షరాలు మనల్ని పిలుస్తున్నాయి" - కందుకూరిని స్మరించిన ప్రసంగం సాహిత్య వాతావరణాన్ని మరింత సమృద్ధిగా మార్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు.



సిక్కోలు పుస్తక మహోత్సవం-2025లో ప్రసంగిస్తున్న తెలుగు పండిట్ పి. శ్రీనివాసరావు

# వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ఉద్యమం

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నేతృత్వంలో రచ్చబండ కార్యక్రమం.

**పాతపట్నం, నవంబర్ 20 :**
పాతపట్నం మేజర్ పంచాయతీ అచ్యుతాపురంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రెడ్డి శాంతి మెడికల్ రంగ ప్రైవేటీకరణ వల్ల సాధారణ ప్రజలు నష్టపోతారని, ముఖ్యంగా పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రైవేటు చేతుల్లోకి మెడికల్ కాలేజీలను అప్పగించడం ప్రజా ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. వైద్య విద్య, వైద్య సేవలు వ్యాపార ధోరణిలోకి వెళ్లి ప్రజా సంక్షేమం దెబ్బతింటుంది" అని ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం ఆరోగ్యరంగం కీలక దశలో ఉందని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం తన బాధ్యతలను ప్రైవేటు చేతుల్లోకి నెట్టడం ప్రజలకు ప్రమాద సంకేతమని పేర్కొన్నారు. "ఎక్కువ ఫీజులు, సీట్లలో అసమానతలు, సాధారణ విద్యార్థులకు అవకాశం లేకపోవడం- ఇవన్నీ ప్రైవేటీకరణతో మరింత తీవ్రమవుతాయి" అని వివరించారు. రచ్చబండ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత, మహిళలు గణనీయంగా హాజరై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమం ద్వారా కోటి సంతకాలు సేకరించి ప్రభుత్వానికి బలమైన సందేశం ఇవ్వడం లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. వైద్య విద్య ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ బాధ్యత తగ్గించే ఏ నిర్ణయాన్నైనా ప్రజలతో కలిసి వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆర్టీఐ అధ్యక్షుడు ఏనుగుతల సూర్యం కల్చరల్ చైర్మన్ పడ్డ నేతాజీ మండల పార్టీ ఉపాధ్యక్షులు గోకవలని రాము పలుకు మోహనరావులు మజ్జి వరదరాజు మజ్జి తిరుపతిరావు ఎంపీటీసీ ప్రతినిధి అమర వెంకట రమణ ఇప్పి నారాయణరావు హిరమండలం మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రామకృష్ణ కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు చింతాడ త్రినాధరావు గేదెల గోవిందరావు తమ్మిరెడ్డి వంశీ పిన్నింటి ఫల్గుణ రావు సింహాద్రి పెద్దింటి నాగేశ్వరరావు పైల కిరణ్ కుమార్ లతోపాటు వైసిపి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళాలు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు, కార్యకర్తలు

### గ్రంథాలయ వారోత్సవాల్లో

# విక్టరీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పాతపట్నం, నవంబర్ 20:**
గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాతపట్నం శాఖా గ్రంథాలయం నిర్వహించిన వివిధ సాంస్కృతిక సాహిత్య పోటీల్లో విక్టరీ స్కూల్ విద్యార్థులు విజయ పతాకాలు ఎగురవేశారు. చిత్రలేఖనం పోటీల్లో విక్టరీ స్కూల్ విద్యార్థులు డి. హేమశ్రీ ప్రథమ స్థానం, డి. రుక్మిణి ద్వితీయ స్థానం సాధించి తమ ప్రతిభను రుజువు చేసుకున్నారు. అలాగే కవితా పఠనం పోటీల్లో విక్టరీ చిన్నారులు బి. భరత్, కె. చరణ్, పి. జస్వంత్ తమ మాధుర్యమైన కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకుని వరుసగా మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. వారోత్సవాల ముగింపు వేడుకల్లో విజేతలకు స్థానిక ఎస్సై కే. మధుసూదనరావు, విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ల రాజు, ఎస్. మధుబాబు బహుమతులు అందజేశారు. విజేతలను విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు, ఏవో మరియు ఉపాధ్యాయులు అభినందిస్తూ, "మా విద్యార్థుల ప్రతిభకు ఇది మరొక గుర్తింపు. ఇలాంటి పోటీలు పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

# చిన్న సింగన్నపల్లెలో ఉల్లి పంట పరిశీలన

### న్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ బీజే బ్రహ్మం..

**దువ్వూరు, నవంబర్ 20:**
దువ్వూరు మండలం చిన్న సింగన్న పల్లె గ్రామంలో ఉల్లి పంటను పరిశీలించిన న్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ బీజే బ్రహ్మం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులు అనుసరించు వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని ఉల్లి పంట ఉత్పాదకను పెంచటానికి పాటించవలసిన పద్ధతులను రైతులకు తెలియజేశారు. ఆధునిక పద్ధతులలో రైతులు ఉల్లి పంటలో ఎత్తు మడుల పద్ధతుల గురించి ఎరువుల యాజమాన్యం, పంట కోసిన తర్వాత తీసుకోవాల్సిన పద్ధతులు, నిల్వ చేసుకోవడానికి గోదములు, గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు వారికి తెలియజేస్తూ కేపీ ఉల్లి కొనుగోలు కేంద్రం మైదుకూరులో శాశ్వతంగా ఏర్పాటు చేయాలని, వీటికి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయటానికి మన రాష్ట్రానికి లైసెన్సు మంజూరు చేయాలని, మరియు రైతులకు కె.పి ఉల్లి విత్తనాలు సబ్సిడీలో ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలోన్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ సభ్యులు మనోజ్, రాజీవ్ కుమార్, భార్గవ్, రాష్ట్ర ఉద్యానవన శాఖ కార్యాలయం అధికారి జయదాగ్ని, ఎన్ హెచ్ఆర్ డిఎఫ్ కర్నూల్ నుండి శరవణన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సతీష్, మైదుకూరు ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ, చిన్న సింగన పల్లె ఉద్యానవన సహాయకులు నరసింహులు, మాధవి, రూపా, మదిరేపల్లి, చిన్న సింగనపల్లి, గొల్లపల్లి, రైతులు పాల్గొన్నారు.


రైతుల సమావేశంలో మాట్లాడుతున్న న్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ బీజే బ్రహ్మం

## బేస్‌బాల్ పోటీలో రాష్ట్ర స్థాయి విజేతగా జశ్వంత్

### కొమ్ముపలస హైస్కూల్‌లో అభినందన సభ ..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 20:**
లక్ష్మీ నర్సు పేట మండలంలోని కొమ్ముపలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వై.జశ్వంత్ బేస్‌బాల్‌లో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు జెశ్వంత్ కు శాలువా కప్పి జ్ఞాపిక తో సన్మానించి అభినందనలు తెలియజేశారు. నవంబర్ 15 నుండి 17 వరకు కడప జిల్లా లో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్.ఐ. రాష్ట్ర స్థాయి అండర్ -19 బేస్ బాల్ ఆటలు పోటీలో శ్రీకాకుళం టీమ్ ప్రథమ స్థానం నిలిచింది. టీమ్ లో జెశ్వంత్ సభ్యులు గా ఉన్నారు. పాఠశాల విద్యార్థి విజయం సాధించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు ఎ.లలిత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఇటి ఎస్.రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు


జశ్వంత్



జశ్వంత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పూలతో అలంకరణ. దేవాలయంలో దీపోత్సవం నిర్వహించిన దృశ్యం

## వైభవంగా లక్ష దీపోత్సవం

**అమరాపురం, నవంబర్ 20:**
అమరాపురంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామి శ్రీ షిరిడి సాయిబాబా స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాల వద్ద మహిళలు ముగ్గులు వేశారు. గురువారం చివరి కార్తీక మాసం సందర్భంగా శ్రీ బసవేశ్వర స్వామికి, అర్చకులు విరుపయ్య స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా స్వామికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అర్చకులు హరీష్ బట్టర్ అభిషేకం ,కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణం వివిధ రకాల పూజలు నిర్వహించారు. మహిళలు ఆయా దేవాలయాల వద్ద దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


శ్రీ బసవేశ్వర స్వామికి పూలతో అలంకరణ.శ్రీ షిరిడి సాయి దేవాలయంలో స్వామికి పూలతో అలంకరణ. శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో దీపోత్సవాలు

## మారని గంగపుత్రుల తలరాతలు!

*నేడే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం..*



సాంప్రదాయ మత్స్యకారులు ప్రతి సంవత్సరం నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని,జరుపుకుంటూనే ఉన్నారు,తమ సమస్యలను ఏకరవు పెడుతూనే ఉన్నారు,కానీ ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉంది. ముఖ్యంగా మైదాన ప్రాంత మత్స్య కార్మికులు రాయలసీమ ప్రాంతంలో ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాల పై ఆధారపడి చేపల వేటను సాగిస్తూ బ్రతుకుతున్నారు. మత్స్య సహకార సంఘాలలో సమస్యలు పేరుకుపోయి, కేవలం ఉద్యోగుల కోసమే అన్నట్లుగా మారిపోయి, మత్స్య కార్మికులకు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రభుత్వాలు గంగపుత్రుల సమస్యలను పరిష్కారం చేస్తామన్న మాటలు కోటలు దాటుతున్నాయే గాని ఆచరణ గడప దాటడం లేదు. సాంప్రదాయ మత్స్యకారులు రాయలసీమ ప్రాంతంలో ప్రాథమిక మత్స్య సహకార సంఘాల పై ఆధారపడి బ్రతుకుదామ నుకుంటే ఆ సంఘాలు పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోయిన కారణంగా సాంప్రదాయ మత్స్యకారులు రోజువారి కూలీలుగా బ్రతికే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. తాము పస్తులుండి ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న సాంప్రదాయ మత్స్యకారులను గురించి ఈ ప్రభుత్వాలు ఆలోచించడం లేదు,కనీస గౌరవం లేదు, అంటరానితనంతో అలమటిస్తున్నారు. సముద్ర తీర ప్రాంతాలలో వేట నిషేధం కాలములో మత్స్యకార భరోసా ఇస్తున్న ప్రభుత్వం,మైదాన ప్రాంతంలో చెరువులు,నదులు, ప్రాజెక్టులలో వేట సాగిస్తూ మత్స్య సహకార సంఘాల పై ఆధారపడిన సాంప్రదాయ మత్స్యకారులకు"మత్స్యకార నేస్తం"ప్రత్యేక పింఛన్లు, సబ్సిడీ రుణాలు, ఫిష్ మార్ట్ ఏర్పాటు చేసుకోవడానికి గ్రామ మున్సిపాలిటీలలో స్థలాలు, గదుల కేటాయింపులు, ప్రాసెసింగ్ యూనిట్లు,ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు,మత్స్య సహకార సంఘాలకు, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్(ఆప్ కాఫ్) సంస్థలకు అధ్యక్షులుగా సాంప్రదాయ మత్స్యకారులను నామినేట్ చేసే జీవో తీసుకువచ్చి,వారి పిల్లలకు ఉచిత విద్య,వైద్య సౌకర్యాల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టకపోతే ఇప్పటికే వలస బాట పట్టిన సాంప్రదాయ మత్స్యకారులు ఎటుపోవాలో దిక్కుతోని పరిస్థితులలో ఆత్మహత్యలు,ఆకలిచావులకు గురికాక తప్పదు.ప్రపంచ మత్స్య కారుల దినోత్సవానికి అర్థం ఉండదు.కావున ఈ ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా నైనా మంచి నిర్ణయాలు తీసుకుంటారని, తద్వారా మంచి రోజులు వస్తాయని ఆశిద్దాం.

***- కెవి రమణ, జిల్లా అధ్యక్షులు, బెస్త సేవా సంఘం, అనంతపురం జిల్లా.***

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన డీసీసీబీ చైర్మన్ మంచూరు

**బద్వేల్, నవంబర్ 20:**
అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదలకు కడప జిల్లా పెండ్లిమర్రి మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్వాగతం పలికారు. కడప జిల్లా అధ్యక్షుడు రెట్టప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి కి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.


ముఖ్యమంత్రికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు



గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

## విజ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు

### విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలపై ఆసక్తి పెంచుకోవాలి.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున...

**బెళుగుప్ప, నవంబర్ 20:**
విజ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని, విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలపై ఆసక్తిని పెంచుకోవాలని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం వ బెళుగుప్ప శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, ఎస్సీ కాలనీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, సన్ రైజర్స్ ఇ. మీ స్కూల్ కరెస్పాండెంట్ మారెన్న పాల్గొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గుతోందని, సెల్ ఫోన్లు, టీవీలు, యూట్యూబ్ ఛానల్స్ ప్రభావంకు లోనై పుస్తక పఠనా శక్తికి దూరమవుతున్నారన్నారు. విద్యార్థుల్లో పఠనా శక్తితో విజ్ఞానవంతులుగా తయారవుతారన్నారు. గతంలో విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రామస్తులు గ్రంథాలయాలకు వచ్చి అనేక విషయాలను తెలుసుకునేవారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలకు సన్నద్ధమయ్యే వారికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. విద్యార్థులు, విద్యావంతులు, నిరుద్యోగులు గ్రంథాలయాలకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి నాగార్జున రెడ్డి, సన్ రైజర్స్ స్కూల్ కస్పాండెంట్ మారెన్న, గ్రంథాలయ అధికారి ప్రతాప్ రెడ్డి




రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన హరిసాత్విక్,రాజశేఖర్ లను అభినందిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ,హెచ్ఎం వెంకటప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, బేస బాల్ పోటీలకు బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

### హరిసాద్విక్, రాజశేఖర్‌ను అభినందించిన డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ హెచ్ఎం వెంకటప్రసాద్...

**బెళుగుప్ప, నవంబర్ 20:**
రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హరి సాద్విక్ రాజశేఖర్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 సాఫ్ట్ బాల్ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపిక ఈనెల 19వ తేదీ బుధవారం అనంత స్పోర్ట్స్ విలేజ్, ఆర్డిటి అనంతపురం నందు జరిగాయి. ఈ ఎంపికలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెళుగుప్పకు చెందిన 8వ తరగతి విద్యార్థి హరిసాద్విక్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల 22 నుండి 24 వరకు పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడన్నారు.
అదేవిధంగా అండర్- 17 బేస్ బాల్ ఉమ్మడి జిల్లా ఎంపికలు ఈనెల 16వ తేదీ ఆదివారం అనంత క్రీడా గ్రామం ఆర్డిటి అనంతపురం జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8వ తరగతి విద్యార్థి రాజశేఖర్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి అండర్-17 బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు ఈనెల నవంబర్ 26 నుండి 28 వరకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం లో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 బేస్బాల్ పోటీలలో పాల్గొంటాడన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో విజయంతో తిరిగి రావాలని అలాగే మంచి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలలో కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ,ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్,పీడీ గోపాల్ రెడ్డి పిడి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రయ్య,గోవింద్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..




రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన హరిసాత్విక్,రాజశేఖర్ లను అభినందిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ,హెచ్ఎం వెంకటప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం



రాయదుర్గం పట్టణంలో ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆదిదంపతులు. భక్తులకు దర్శనమిస్తున్న స్వయంభు ఉద్భవ మూర్తి జమ్మకేశ్వర స్వామి. కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# దేవాలయాల్లో కార్తీక లక్ష దీపోత్సవాలు

### ముగిసిన కార్తీక పూజలు..

**రాయదుర్గం/డి.హీరేహల్ నవంబర్ 20:**
హిందువులకు అతి ముఖ్యమైన పండుగలో ఒకటైన కార్తీక మాసం గురువారం ముగుస్తుండడంతో రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో శివనామస్మరణంతో మారుమోగింది. లక్ష దీపాలతో వెలుగుల హరివిల్లులా ముస్తాబు చేసిన ఆలయాల ప్రాంగణాలలో భక్తులతో కిక్కిరిశాయి. కార్తీక మాసం చివరి రోజు గురువారం పురస్కరించుకొని ఆలయాలు వేకువ జామున నుండి దేవాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కూడా ఉదయం నుండే భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం రాయదుర్గం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో వెలసిన ప్రముఖ దేవాలయాల్లో ఏర్పాటుచేసిన లక్ష దీపార్చన కోసం భక్తులు తరలి రావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయింది.
రాయదుర్గం ప్రాంతం వ్యాప్తంగా నేమకల్లుఆంజనేయ స్వామి మురడిఆంజనేయస్వామి మండల కేంద్రమైన డి హిరేహాళ్ గ్రామంలోని శైవ ఆలయాలు అలాగే భక్తులతో నిత్యం పూజలు అందుకుంటున్న అవధూత శివలింగతాత మఠం శ్రీకృష్ణ దేవాలయం అలాగే ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గవి సిద్దేశ్వర దేవాలయాలలో లక్ష దీపోత్సవ కార్తీక పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యంగా శివలింగ తాత మఠంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశులు నాగవల్లి పుష్పావతి దంపతుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.
రాయదుర్గం పట్టణంలోని శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అలాగే స్వయంభు ఉద్భవ మూర్తి జమ్మకేశ్వర స్వామి దేవాలయం నీలకంఠేశ్వర స్వామి దేవాలయం పాండురంగ స్వామి దేవాలయం హటకేశ్వర స్వామి దేవాలయం పలు దేవాలయాల్లో లక్ష దీపోత్సవాలు కార్తీక పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్తీక పూజలు సందర్భంగా ఆయా దేవాలయాల్లో భక్తుల సౌకర్యం కోసం కమిటీలు ధర్మకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. అదనపు క్యూ లైన్లు అన్నప్రసాదాలు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం చివరి రోజు కావడంతో భక్తులు రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాలలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.



డి హిరేహాల్‌లో వెలసిన జగద్గురు అవధూత శివలింగ తాత



డి హిరేహాల్ గ్రామంలోని మఠంల వైభవంగా కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రర్..

**అనంతపురం రూరల్, నవంబర్ 20:**
బాలలు మన జాతీయ సంపద అని, వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. రాప్తాడు మండలం పంగల్ రోడ్డులోని ఆర్.డి.టి సమ్మిళిత ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్ , ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి, విభిన్న ప్రతిభావంతుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, ఆర్.డి.టి డైరెక్టర్స్ మహమ్మద్ రఫీక్, సీభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల ఫెర్రర్ మాట్లాడుతూ బాలలు వారి హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని, భవిషత్తులో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని అన్నారు. బాలల స్నేహ జిల్లాగా ఉమ్మడి అనంతపురం జిల్లాను చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పిల్లలు, తల్లిదండ్రులకు పిల్లల సమస్యల పట్ల అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ బాలల దినోత్సవ థీమ్ అయిన ఎవెరీ చైల్డ్, ఎవెరీ రైట్, మై డే, మై రైట్ ను ప్రస్తావిస్తూ "ప్రతి పిల్లవాడి హక్కు ప్రతి రోజూ గౌరవించబడాలి. పిల్లలు సురక్షితంగా, రక్షితంగా, గౌరవంతో పెరిగే వాతావరణం కల్పించడం సమాజం మొత్తానికి ఉన్న పెద్ద బాధ్యత. పిల్లల ప్రతి రోజును వారి హక్కుల రోజుగా మార్చేందుకు మనందరం కలిసి పనిచేయాలని కోరారు .
ఐసిడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి, విభిన్న ప్రతిభావంతుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాలలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు శ్రద్ధ చూపడం అభినందనీయం అని ప్రశంసించారు.చివరిగా చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికిముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి కోఆర్డినేటర్స్ ఆదినారాయణ,హనుమంతు, కౌన్సిలర్ చరిత ఫెర్రెర్, ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి, ప్రాథమిక ఉన్నత పాఠశాలఉపాధ్యాయులు , చిన్నారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



సంప్రదాయ నృత్యం చేస్తున్న చిన్నారులు

## మోడల్ అసెంబ్లీకి యాడికి జడ్.పి.హెచ్. హైస్కూల్ విద్యార్థి అనిల్ కుమార్ ఎంపిక



**యాడికి, నవంబర్ 20 :**
నవంబర్ 26 న జరుగు రాజ్యాంగ దినోత్సవము. సందర్భంగా ఆమరావతిలో నిర్వహించనున్న మోడల్ అసెంబ్లీకి యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి సి.అనిల్ కుమార్ ఎంపికయినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు తెలిపారు. జిల్లాలోని 8 నియోజవర్గాల నుంచి ఒక్కొక్క విద్యార్థి అమరావతిలో ఈనెల 26వ తేదీ నిర్వహించనున్న మోడల్ శాసనసభకు ఎంపికయ్యారన్నారు. తాడిపత్రి నియోజకవర్గం నుండి యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి. అనిల్‌కుమార్ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన అనిల్ కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు అభినందించారు.



అన్నదానం చేస్తున్న మాజీ మేయర్ రాగే పరుశురాం దంపతులు

## రేణుక యల్లమ్మ దేవాలయంలో అన్నదానం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 20:**
నగరంలోని పాతవూరు ఉమా నగర్ శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మేయర్ రాగే పరశురామ్, ఆయన సతీమణి కార్పొరేటర్ బండి నాగమణి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని.అన్నారు. అన్న దాన కార్యక్రమం లోవేలాది మంది భక్తులు పాల్గొన్నారు నెల రోజుల పాటు భజన కార్యక్రమాలు చేపట్టిన బృందం కు దాతలను మాజీ మేయర్ రాగే పరశురామ్ చేతుల మీదుగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరసింహా, ప్రసన్న నాగరాజు, గోసలలక్ష్మన్న,నవీన్,మంజు, హేమంత్.,రమ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



నాణెముల స్టాంపుల ప్రదర్శనను ప్రారంభిస్తున్న దృశ్యం.

## గత చరిత్ర భావితరాలకు తెలియాలి

**అనంతపురం కల్చరల్, నవంబర్ 20:**
నేటి తరానికి భావితరాల వారికి గత చరిత్ర ఆనవాళ్లను తెలుసుకొని అవగాహన కల్పించుకోవాలని డిఆర్ డిఎ పిడి శైలజ పేర్కొన్నారు. ప్రపంచ వారోత్సవాలలో భాగంగా రెండవ దినం ఆలు మూర్తి నగర్ లోని శ్రీ కల్లూరు సుబ్బారావు పురావస్తు శాఖ కార్యాలయంలో నాణెములు స్టాంపుల ప్రదర్శనను ప్రారంభించారు. పురావస్తు శాఖ ఇంటాక్ట్ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ పిడి శైలజ,, రామ్ కుమార్, సంచాలకులు స్వామి నాయక్ పాల్గొన్నారు. నాణెములు స్టాంపులను సేకరణ చేసి ప్రదర్శన చేసిన గోవిందు రాజుల గుప్తా, శివప్రసాదులను అభినందించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి, మధ్యగం కాలంలో నాణెములను బ్రిటిష్ స్టాంపులను ఎంతో జాగ్రత్తగా సేకరించి ప్రదర్శన చేయడం చరిత్ర యొక్క గొప్పతనాలను తెలుపుతుంది అని పేర్కొన్నారు కార్యక్రమంలో ఇంపాక్ట్ సభ్యులు కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## శైలజానాథ్ మాతృమూర్తి గంగమ్మ మృతి

**అనంతపురం రూరల్, నవంబర్ 20:**
మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త డా. సాకే శైలజానాద మాతృమూర్తి సాకే గంగమ్మ (76) తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.గంగమ్మ మరణంతో కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# శ్రీ కెంచమాంబ దేవి ఆలయంలో కార్తీక లక్ష దీపోత్సవం



శ్రీ కేంచమాంబ దేవికి పూలతో అలంకరణ

**అమరాపురం,, నవంబర్ 20:**
మండల పరిధిలోని తమ్ముడే పల్లి పంచాయతీ గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కెంచ మాంబ దేవికి, నాగరకట్టకు కార్తీక మాసం చివరి గురువారం లక్ష దీపోత్సవం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. భక్తాదులు అమ్మవారికి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కెంచమాంబ దేవి,కి , నాగరకట్టకు అభిషేకం,, కుంకుమార్చన, పుష్ప అర్చన, షోడా చౌకచార, దీపారాధన, భక్తులు తెచ్చిన వివిధ పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ అర్చకులు చిదానంద స్వామి, దొడ్డయ్య స్వామి చే విశేష పూజలను నిర్వహించారు.. గురువారం గౌడనకుంట గ్రామానికి చెందిన బత్తేరు వంశస్థులు, దొడ్డజ కుటుంబ సభ్యులు, భక్తులు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయ యజమానుల ఆధ్వర్యంలో వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదం అందజేశారు.. విచ్చేసిన భక్తులకు బత్తేరు వంశస్థులు, దొడ్డజ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాలు సమీప కర్ణాటక రాష్ట్రం నుండి మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. మొక్కుబడును తీర్చుకున్నారు




నాగరకట్ట వద్ద దీపోత్సవం .దీపాలను వెలిగిస్తున్న మహిళలు. భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# రజినీకి పురస్కారం

రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం 50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.



# ఏఐ మార్ఫింగ్ ఫొటోలతో నష్టం



తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.
మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్‌లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్‌లకు రానని చెప్పారు.కొన్ని సినిమాల్లో నన్ను విలన్‌గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు.
తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్‌కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు.
'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్‌గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్‌లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను. ఈ సినిమా చూసి మరో మహిళ ఫోన్ చేశారు. శరీరం లేని వ్యక్తి, కళ్లకు కనిపించని వ్యక్తి హీరోయిన్‌ను ఎలా కలవాలని అనుకుంటాడు అని నాతో వాదించారు. ఆమెకు నేను ఆ సినిమా కథే అది అని వివరించలేకపోయాను'. 'ప్రేక్షకులు మనం తీసే సినిమాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

# నేడు థియేటర్లలోకి అల్లరి నరేష్ మూవీ




టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్‌నర్‌ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించు కున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. తక్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్‌లో అల్లరి నరేశ్‌ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్‌తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు. ప్రేక్షకుల అభిరుచి ప్రతీ పది సంవత్సరాల కోసారి మారుతూ వస్తుంది. నేను గతంలో రైమింగ్ డైలాగ్స్, కౌంటర్స్‌తో సాగేకామెడీ సినిమాలు చేసేవాడిని. సుడిగాడు స్పూఫ్ సినిమా.ప్రేక్షకులు కూడా ప్రతీ కంటెంట్‌పై స్పూఫ్స్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. జోకులు ఖచ్చితంగా ఆర్గానిక్‌గా ఉండాలి. వాటిని సోషల్ మీడియా మీమ్స్‌ను నుంచి అస్సలు కాపీ చేయొద్దు. జనాలు ఇప్పుడు ఆర్గానిక్‌గా ఉండే సెన్సిబుల్ కామెడీని ఆశిస్తున్నారని చెప్పుకొచ్చాడు అల్లరి నరేశ్.

# అమీర్‌పేట్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా




రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు
అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' నవంబర్ 21న శుక్రవరాం రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈటీవీ విన్ ఒరిజినల్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమాకు సాయిలు కంపాటి స్టోరీ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం స్వయంగా నిర్వహించారు. ఇప్పటికే విడుదలైన ప్రతి అప్‌డేట్ మంచి అంచనాలు తీసుకొచ్చింది. అయితే తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయిలు చేసిన కామెంట్స్ మాత్రం టాలీవుడ్‌లో పెద్ద చర్చగా మారాయి. మా సినిమా చిన్నదైనా, దాని వెనక ఉన్న ఎమోషన్ చాలా పెద్దది. పల్లెటూరి కథలు, అమాయకమైన ప్రేమ, ఊర్లో జరిగే నిజ జీవిత సంఘటనలు నాకు తెలుసు. నేను విమానం నుంచి దిగి వచ్చే హీరోల కథలు రాయలేదు. మన దగ్గర జరిగిన నిజమైన కథను తీసుకొచ్చా. ఈ సినిమా 15 ఏళ్ల పాటు నరకం చూసిన ఒక జంట నిజ జీవితాన్ని ఆధారంగా చేసుకున్నదని దర్శకుడు చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దు, సినిమా నచ్చకపోతే వదిలేయండని అభిమానులకు కోరుతూ.. మా టీమ్ ఎంత కష్టపడిందో మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. మన కష్టానికి తగిన ఫలితం తప్పకుండా వస్తుందని అంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దని కోరుతూ.. 'ఈ సినిమాకు నెగెటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!' అని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా టీమ్ కష్టాన్ని నమ్మి ఇలాంటి ఛాలెంజ్ చేస్తున్నానని చెప్పారు. సాయిలు కంపాటి స్టేట్‌మెంట్ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి సినిమాపైనే పడింది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.